
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 17, మే 2025
www.prajajyothinews.com



## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే వారికే పార్టీ పదవులు

**పెన్ పహాడ్, మే 16( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో మండల సంస్థగత నిర్మాణం సన్నాహక విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఎమ్మెల్యే మరియు అబ్జర్వర్ మురళి నాయక్, సక్రు నాయక్, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మురళి నాయక్, సక్రు నాయక్ మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే



# చెరువు మట్టి కొల్లగొట్టి..!



- రోడ్డు పనులు పేరుతో చెరువు మట్టి తరలింపు అడ్డుకున్న గ్రామస్తులు
- రోడ్డు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారని అధికారులను నిలదీసిన స్థానికులు
- అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రోక్లేనర్, లారీలను వెనక్కుపంపించాలని డిమాండ్
- ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో రంగంలోకి రెవెన్యూ పోలీస్ అధికారులు
- గ్రామంలో అక్రమంగా మట్టిని తరలించడం ద్వారా ప్రజా అవసరాలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నాం
- చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్

**అనంతగిరి, మే 16 (ప్రజా జ్యోతి)**
ప్రభుత్వ చెరువుల నుంచి ఏలాంటి మట్టిని తరలించాలన్న సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని నిబంధనలో ఉన్నా ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రభుత్వ చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన అధికారులు మౌనం పాటించటం పట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు సామాన్యులు ఇల్లు కట్టుకునేందుకు పిరికెడు మట్టి చెరువు నుండి తరలించాలన్న అనుమతులు

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య



వలిగొండ మే16(ప్రజాజ్యోతి ) ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య ఇద్దరు కలిసి మృతదేహాన్ని తీసుకవెళ్లి మండలంలోని భీమ లింగం కాల్వలో వేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై స్థానిక పోలీసు

## ఎక్కడి ధాన్యం అక్కడే... అన్నదాతను ఆదుకోండి



## నల్గొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- మున్సిపాలిటీలో నూతన జనరేటర్, జెసిబి, రోబోటిక్ జట్టింగ్ మిషన్లను ప్రారంభించిన మంత్రి



# డెంగ్యూను అరికట్టడం అందరి బాధ్యత

**- దోమ పుట్టొద్దు,కుట్టొద్దు - డా.వి.నరేష్**



**గరిడేపల్లి,మే 16(ప్రజా జ్యోతి):** డెంగ్యూ నివారణని అరికట్టడం అందరి బాధ్యతని డా,వి.నరేష్ అన్నారు. శుక్ర వారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా దోమలు పుట్టకుండా చూద్దాం కొట్టకుండా చేద్దాం అంటూ నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు అని దోమల ద్వారా డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా,ఫైలేరియా వ్యాధులు వస్తాయన్నారు. పగటిపూట కుట్టిన దోమల ద్వారానే డెంగ్యూ వస్తుందన్నారు. వారానికి ఒక్కసారి ఫ్రైడే డ్రై డే(ప్రతి శుక్రవారం) నిర్వహించి ఇంట్లో మురికి నీటి నిల్వలు లేకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. డ్రై గా ఉండటం వల్ల దోమలు పెట్టిన గుడ్లు,లార్వాలు అంతరించిపోతాయన్నారు. మురికి కాలువలో చెత్తాచెదారం లేకుండా నీరు సాఫీగా వెళ్ళేవిధంగా చూడాలన్నారు. ఈ ర్యాలీ లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్,సబ్ యూనిట్ ఆఫీసర్ ఏ. రామకృష్ణ,పి హెచ్ఎన్ శారద, సూపర్వైజర్స్ యన్.అంజయ్య గౌడ్,వెంకటరమణ,శ్రీనివాస్, ఎంపీహెచ్ఏ,ఎల్టి ఉపేందర్, ఏఎన్ఎమ్స్ సరస్వతి ,కవిత, అంజలి,విజయ,సైదమ్మ బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు ఉమా, సైదమ్మ,అంజమ్మ, ఉపేంద్ర,కోటేశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతిదేవికి ఘనంగా అభిషేకం

**- భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన**





**సూర్యాపేట రూరల్,మే 16(ప్రజాజ్యోతి):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మూల నక్షత్రం,సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ సరస్వతి అమ్మవారికి ఘనంగా అభిషేకం చేశారు. అనంతరం శ్రీ చక్ర దేవతకు మహిళా భక్తులచే కుంకుమ పూజ చేసి నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కల్లేపల్లి శ్రీ బంగారం మైసమ్మ తల్లి జాతర

**- 19వరకు జరిగే జాతర కు వేలాదిగా తరలి రానున్న భక్తులు**

**- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు**





**దామరచర్ల, మే 16,( ప్రజాజ్యోతి ):** గిరిజనుల ఆరాధ్య దైవంగా,కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న మండలంలోని కల్లెపల్లిలో వేంచేసియున్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి జాతరను ఈనెల 17 నుండి 19 వరకు నిర్వహించేందుకు అధికారులు, ఆలయ కమిటీ ముమ్మర ఏర్పాట్లు చేశారు. ప్రతి రెండేళ్లకోసారి ఆనవాయితీగా నిర్వహించే జాతర కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు తరలివస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ నుండి దేవాలయం వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే జాతర ను గిరిజన సాంప్రదాయం ప్రకారమే కాకుండా, ఆగమ వైదిక శాస్త్ర నిబంధన అనుసరించి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 17న వైశాఖ బహుళ పంచమి సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం తో కార్యక్రమాలు మొదలుపెట్టి సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయం నుండి కల్లేపల్లి వరకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, 18 వతేదీన అమ్మవారికి అభిషేకాలు, బోనాల సమర్పణ చండీ, రుద్రహోమాలు, 19వ తేదీన గ్రామోత్సవ ఊరేగింపు తో జాతర మహోత్సవం



పూర్తవుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. రెండేళ్లకోసారి జరిగే అమ్మవారి జాతరను ప్రజలు దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ దస్రు నాయక్, అజ్మీర బొజ్యా, ధీరావత్ బహుదూర్, భూక్య జాను, వాంకుడోతు మంగ్య, ధీరవద్ కిషన్, అమ్రు, మంగ్త, సైదా నాయక్, గంటెపంగు చిన్న సైదులు, సుధాకర్,మాలు, పందిర్ల లక్ష్మమ్మ, బాలు తదితరులు ఉన్నారు.

# నల్గొండ మున్సిపాలిటీనీ ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**- మున్సిపాలిటీలో నూతన జనరేటర్, జెసిబి, రోబోటిక్ జట్టింగ్ మిషన్లను ప్రారంభించిన మంత్రి**







**నల్గొండ మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ మున్సిపాలిటీలో 15వ ఫైనాన్స్, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ. 106. 10 లక్షలతో నూతనంగా కొనుగోలు చేసి ఏర్పాటు చేసిన జనరేటర్, జెసిబి, ల్యాడర్ ను, అదేవిధంగా పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లినిక్ కు సంబంధించి వెల్స్ ఫార్గో అందజేసిన రోబోటిక్ జట్టింగ్ మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీటి సమస్య లేకుండా అన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత మున్సిపాలిటీ అధికారులను మంత్రి ఆదేశించారు. వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ ఎస్ ఇ వెంకటేశ్వర్లు, ఈ ఈ మేడి రాములు, ఏఈ వగ్గే ప్రవీణ్ భార్గవ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమద్, ఆలకుంట్ల మోహన్ బాబు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, గడిగ శ్రీనివాస్, బొజ్జ శంకర్, శ్రీనివాస్ , ఆమీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మట్టి.... కొల్లగొట్టి!

**రోడ్డు పనులు పేరుతో చెరువు మట్టి తరలింపు**

**అడ్డుకున్న గ్రామస్తులు**

**రోడ్డు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకుతున్నారని**

**అధికారులను నిలదీసిన స్థానికులు**

**అక్రమంగా మట్టిని తరలిస్తున్న ప్రోక్లేనర్, లారీలను వెనక్కు**

**పంపించాలని డిమాండ్**

**ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో**

**రంగంలోకి రెవెన్యూ పోలీస్ అధికారులు**

**గ్రామంలో అక్రమంగా మట్టిని తరలించడం ద్వారా ప్రజా**

**అవసరాలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నాం**

**చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు**

**తీసుకోవాలని ప్రజలు డిమాండ్**







**అనంతగిరి, మే 16 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ చెరువుల నుంచి ఏలాంటి మట్టిని తరలించాలన్న సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని నిబంధనలో ఉన్నా ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రభుత్వ చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన అధికారులు మౌనం పాటించటం పట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు సామాన్యులు ఇల్లు కట్టుకునేందుకు పిరికెడు మట్టి చెరువు నుండి తరలించాలన్న అనుమతులు కావాలంటూ నిబంధనలు సూచించే అధికారులు ఆ బడా మాజీ ప్రజాప్రతినిధికి నిబంధనలు ఎందుకు వర్తించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు పేదవాడికి ఒక న్యాయం ప్రజాప్రతినిధులకు ఒక న్యాయమా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పోలీస్ రెవెన్యూ అధికారులు అనుమతులు లేకపోయినా ఉన్నాయని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలోని చెరువు మట్టిని వివిధ అవసరాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగానే ఉపయోగించాలని మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని తెలియజేశారు గ్రామం నుండి మట్టిని తరలించడం ద్వారా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేసి గ్రామంలో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం

**-డా" వినయ్ కుమార్**



**మునగాల మే 16 ప్రజా జ్యోతి): -** ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి నిర్మూలించవచ్చునని మునగాల మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో రేపాల గ్రామంలోని పీహెచ్‌సీ కార్యాలయాం ఆవరణతో పాటు గ్రామ సచివాలయం లో శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు, వైరస్ వ్యాప్తి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలను వైద్య అధికారి వివరించారు. దోమల కాటు వల్ల వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని, దోమలపై దండయాత్ర చేద్దాం అంటూ ర్యాలీ చేస్తూ వైద్యారోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవరం నర్సరీ పనులను పరిశీలించిన ఏపీవో శైలజ



**మునగాల మే 16 ప్రజా జ్యోతి): -** మునగాల మండలం మాధవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీలో జరిగే పనులను మునగాల మండల ఏపీవో శైలజ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

## ఎక్కడి ధాన్యం అక్కడే... అన్నదాతను ఆదుకోండి



**భూదాన్ పోచంపల్లి, మే 16 (ప్రజాజ్యోతి)** ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చి మార్కెట్లో అమ్ముకుందాం అంటే పడిగాపులు కాసే పరిస్థితి దాపురించింది దీనితో అన్నదాత ఆగమవుతున్నాడు. భూదాన్ పోచంపల్లి మండలంలోని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి ఇబ్బందులు పడుతున్న పట్టించుకొనే నాథుడే లేడని రైతులు వాపోతున్నారు. వానకాలం సీజన్ వారం రోజుల్లో రాబోతున్న కొనుగోలు కేంద్రాలలో పోసిన యాసంగి ధాన్యం ఇంతవరకు సగానికి పైగా కాంటాలు కాలేదనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హమాలిల కొరత, బస్తాలు సరిపడా లేక, లారీలు సరిగా రాక, మిల్లర్లు సహాకరించక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లర్లుకు తరలించాలని దీనికి అధికారులు చొరవ చూపాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## లైసెన్స్ లేనివారు, చిన్నపిల్లలు వాహనాలు నడపరాదు : ఎస్సై అనిల్ కుమార్



**రాజాపేట మే 16 (ప్రజా జ్యోతి)** లైసెన్సు లేనివారు చిన్న పిల్లలు వాహనాలు నడపరాదని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజపేట మండలం నమిల క్రాస్ రోడ్ వద్ద పోలీస్ బృందంతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లు నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. నిషేధిత వస్తువులను వాహనాలలో తరలిస్తే అట్టి వాహనాలను సీజ్ చేసి యజమానిపై, డ్రైవర్ పై కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ హెచ్చరించారు. ట్రాఫిక్,రోడ్డు నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని, ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.

## ఏఈఓ సస్పెన్షన్ పై సర్వత్ర విమర్శ

**- అపవాదును మూట కట్టుకుంటున్న అధికారులు**

**రాజాపేట, మే 16 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలం దూది వెంకటాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం సంఘటన లో సెంటర్ ఇన్చార్జి ఏఈఓ పై సస్పెన్షన్ వేటు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వ్యాపారులు ఐజేపి కేంద్రంలో ధాన్యముకుప్పలు పోసిన సంఘటన పై అధికారులు తీసుకున్న అతివేగం నిర్ణయం తో వారు అభద్రత మూటకట్టుకున్నారు. నిజాయితీగా ఉద్యోగం చేస్తూ మొదటగా గుర్తించి అట్టి ధాన్యం రాశులను పక్కకు పెట్టి, ఐకెపి కేంద్రంలో దాన్యం కొనుగోలుకు ఎలాంటి అవకాశం ఇవ్వని ఏఈఓ సంబంధిత అధికారులకు ఇప్పటికప్పుడు సమాచారం ఇచ్చి రైతులకు పూర్తి సేవలు అందిస్తున్నప్పటికీ సదరు ఉద్యోగిని తప్పుబడుతూ, తప్పుడు సమాచారంతో జిల్లా అధికారులు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సర్వత్ర విమర్శను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని అటు రైతులు దూది వెంకటాపురం ఐకెపి కేంద్ర పరిధిలోని ప్రజలు నాయకులు బహిరంగంగా అధికారుల తీరును విమర్శిస్తూ, అధికారులు చేసిన పొరపాటును వెంటనే సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో నిరసన ధర్నాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. దీంతో కదలికలు మొదలైన జిల్లా అధికారులలో తీవ్ర చర్చ మొదలై దిద్దుబాటు చర్యల వైపు అడుగులు వేస్తున్నారు. నిస్వార్థంగా నిజాయితీగా ఉద్యోగం చేస్తూ లేనిపోని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈఓ పై సస్పెన్షన్ వేటు నిజాయితీగల ఉద్యోగుల విమర్శలను అధికారులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఏ. ఈ. ఓ సస్పెన్షన్ వేటు ఎత్తివేసి విధుల్లో చేర్చుకోవాలని అన్ని పార్టీల వారు, రైతులు, జర్నలిస్టు సంఘాలు, వివిధ శాఖల ఉద్యోగులు కోరుతున్నారు. ఏఈఓ ను ప్రత్యేకంగా అభినందించాల్సింది పోయి ఆరోపించడం జిల్లాస్థాయి అధికారులకు న్యాయం కాదన్నారు.

## రామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి ఎకరం భూమి రిజిస్ట్రేషన్

### - ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి



**మునగాల మే 16(ప్రజా జ్యోతి): –** మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి పెనుగొండ విశ్వనాథం సీతారత్నం దంపతుల వాగ్దానం మేరకు వారి జ్ఞాపకార్థం కుమార్తెలు- అల్లుళ్లు (పబ్బిశెట్టి ప్రసాద్- ఉదయ వీరలక్ష్మి, మంకాల మల్లేశ్వరరావు –హేమలత, వెంపటి కృష్ణ –కాత్యాయని, దారా రవి కిషోర్–కళ్యాణి, వంగవీటి శ్రీనాథ్- శ్యామలాదేవి) దంపతులు భూమిని దేవాలయం పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి అట్టి రిజిస్ట్రేషన్ దస్తావేజులను దేవాలయ కమిటీకి అప్పగించడం జరిగిందని ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి తెలిపారు. పెనుగొండ విశ్వనాథం సీతారత్నం కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరఫున అధ్యక్షులు కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, వంగవీటి గురుమూర్తి, పివిడి ప్రసాద్ ,గ్రామ మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఆలయ కమిటీ సభ్యులు వేట సైదారావు, గంధం అంజయ్య, దాసరి వెంకన్న పాల్గొన్నారు.

## కారు డివైడర్ను ఢీకొని ఒకరు మృతి



**మునగాల మే 16(ప్రజా జ్యోతి): –** మునగాల మండలం బరకతి గూడెం ఫ్లైఓవర్ పై శుక్రవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు అతివేగంగా డివైడర్ను ఢీకొట్టడంతో పల్టీ కొట్టి ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మహమ్మద్ అబ్దుల్ ఖలీల్ (25) మరియు అతని స్నేహితులు మేకలు కొనుగోలు చేయడానికి హైదరాబాదు నుండి విజయవాడకు తన స్నేహితుడైన దిలీప్ కుమార్ యొక్కటీఎస్ 10 ఈజి 1262 గల కారులో తన స్నేహితులతో కలిసి విజయవాడ వెళుతుండగా మునగాల మండలం బరాగతిగూడం ఫ్లైఓవర్ పై అతివేగంగా వచ్చి డివైదర్ను ఢీకొట్టడంతో కారు పల్టీ కొట్ట గా కారులో ఉన్న వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను కోదాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో కారు నడువుతున్న మహమ్మద్ అబ్దుల్ కలీల్ తలకు బలమైన గాయాలు కావడంతో మార్గమధ్యలో చనిపోయాడని మునగాల ఏఎస్ఐ డి. వెంకటరత్నం తెలిపారు. మృతుడి బాబాయి మహమ్మద్ అబ్దుల్ హబీబ్ ఫిర్యాదు ఏరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ ని నేలమట్టం.....



**మోతె మే 16( ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాంపురం తండా గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రింద నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరువలో ఉన్న పడగొట్టాలని విషయంపై స్థానిక గ్రామస్తులు సహాయ సహకారాలతో సూర్యాపేట జిల్లా కోర్టు వారిని ఆశ్రయించి వాటర్ ట్యాంక్ ని కూలగొట్టి దాని స్థానం లో మినీ వాటర్ ట్యాంక్ ని కట్టి చుట్టూ నల్లాలు ఏర్పాటు చేసి బోర్ వేసి స్థానిక ప్రజల నీటి సమస్య తీర్చవలసిందిగా సూర్యాపేట జిల్లా కోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ వారు సంబంధిత ప్రభుత్వాధికారులపై విచారణ జరిపి వాటర్ ట్యాంక్ ను పడగొట్టాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారుల సమక్షంలో 08/05/ 2025 తేదీ నాడు నేలమట్టం చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేలమట్టం చేసిన మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం ఎప్పటి వరకు నిర్మిస్తారు వేచి చూద్దాం.

# కుమ్మరి వామును కూల్చిన పంచాయతీ కార్యదర్శి

### పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కుమ్మర్ల డిమాండ్

### వామును కూల్చిన స్థలాన్ని పరిశీలించిన ఎంపీ ఓ

### ఎంపీ ఓ ముందే ధర్నాకు దిగిన కుమ్మరి సంఘం సభ్యులు

### కుండల తయారీ శిక్షణ కేంద్రానికి ఈ స్థలాన్ని కేటాయించిన గత పాలకవర్గం








**సంస్థాన్ నారాయణపురం, మే 16, (ప్రజాజ్యోతి) :** కుమ్మరి కుండల తయారీ శిక్షణ కేంద్రం కోసం కేటాయించిన స్థలంలో నిర్మించిన కుమ్మరి వామును పంచాయతీ కార్యదర్శి కూల్చివేసిన సంఘటన సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగింది. కుమ్మరి వీధికి సమీపంలో ఉన్న గ్రామ పంచాయతీకి చెందిన కందకం భూమిలో కుమ్మరి సంఘం సభ్యులు గత 15 ఏళ్లుగా కుమ్మరి వాము నిర్మించుకొని తయారుచేసిన కుండలను కాల్చుకుంటున్నారు. ఒక వాము తో కుమ్మరలంతా కుండలను కాల్చుకోలేని పరిస్థితిలో గత మూడు రోజుల క్రితం మరో కొత్త వామును నిర్మించారు. ఈ వామును ఎవరికి సమాచారం ఇవ్వకుండా గురువారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శి తన సిబ్బందితో కూల్చివేసి చెల్లాచెదరు చేసి ఆనవాలు లేకుండా చేశారు. ఇటుకలను పాత సారిని నీటిలో పడవేశారు. విషయం తెలుసుకున్న కుమ్మరి సంఘం సభ్యులు శుక్రవారం కుమ్మరి వామును కూల్చిన ప్రదేశాన్ని పరిశీలించారు. అక్కడికి ఎంపీ ఓ నరసింహారావు, పంచాయతీ పంచాయతీ కార్యదర్శి సతీష్‌ను పిలిపించారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కుమ్మరి వామును కూల్చిన పంచాయతీ కార్యదర్శి ని నిలదీశారు. పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ ముందు కుమ్మరి సంఘం సభ్యులు ధర్నాకు దిగారు. తాము గత 15 ఏళ్లుగా ఈ భూమిలో కుమ్మరి వామను నిర్మించుకొని కుండలను తయారుచేసి ఇక్కడే కాల్చుకుంటు జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. సుమారు 150 మంది సంఘ సభ్యులు ఉన్నందున ఒక వాము సరిపోక మరో వామును నిర్మించామన్నారు. రెండేళ్ల క్రితం గత పంచాయతీ పాలకవర్గం ఉన్న సమయంలోనే కొండల తయారీ శిక్షణ కేంద్రానికి ఈ స్థలాన్ని పూర్తిగా కేటాయించాలని తమ సంఘం ద్వారా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. అప్పటి సర్పంచ్ శ్రీహరి పాలకవర్గం ఈ స్థలాన్ని కుమ్మరి సంఘానికి కేటాయిస్తున్నట్లు తీర్మానం సైతం చేసినట్టు తెలిపారు. గత ఉప ఎన్నికల సందర్భంలోనూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఈ స్థలాన్ని పరిశీలించి కుండల తయారీ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామని, షెడ్డు నిర్మాణానికి 25 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కుమ్మర సంఘం కబ్జాలో ఉన్న ఈ స్థలంలో నిర్మించిన కుమ్మరివామును ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి కూల్చివేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ నరసింహారావును డిమాండ్ చేశారు. అతనిపై చర్యలు తీసుకోవాలని, అట్టి స్థలాన్ని కుండల తయారీ శిక్షణ కేంద్రానికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్తామని ఎంపీ ఓ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షుడు చిలివేరు నరసింహ, కార్యదర్శి వెంకటేశం, మాజీ అధ్యక్షులు సిలివేరు వీరేశం, చిలివేరు అంజయ్య, కుమ్మరి సంఘం నాయకులు తెలంగాణ బిక్షం, బొడ్డుపల్లి గాలయ్య, చిలివేరు సంజీవ, పెంటయ్య, సైదులు, శంకర్, ముత్యాలు, బిక్షపతి, సత్తయ్య, నాగయ్య, యాదయ్య, రమేష, గాలయ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ ఓ వివరణ

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కుమ్మరి వామును కూల్చిన సంఘటన లో గ్రామపంచాయతీ స్థలంలో ఉన్నందున తమ కార్యదర్శి కూల్చివేశాడని ఎంపీ ఓ నరసింహారావు తెలిపారు. గతంలో కుండల తయారీ శిక్షణకు ఈ స్థలాన్ని కేటాయిస్తే రికార్డులను పరిశీలిస్తామని, కలెక్టర్ ఆదేశిస్తే అట్టి స్థలాన్ని కుమ్మరి సంఘానికి కేటాయిస్తామని ఎంపీవో వివరించారు.

# పర్యావరణానికి మేలు చేసే వృక్షాలను విచ్చలవిడిగా నరకడం నేరం: సత్యం

**రాజాపేట మే 16(ప్రజా జ్యోతి)** పర్యావరణానికి మేలు చేసే వృక్షాలనుఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా చెట్లను నరుకుతున్నారు. మన పర్యావరణానికి మేలు చేసే చెట్లు, దురదృష్టవశాత్తూ, కొంతమంది వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కోతకు గురి చేస్తున్నారు. అధికంగా చెట్లను నరుకుట, సంబంధిత అనుమతులు లేకుండా చెట్లను తగులబెట్టడం, వృక్షాలను అక్రమంగా తరలించడం వంటి చర్యలు మన పర్యావరణ సమతుల్యతను అల్లకల్లోలం చేస్తోందివృక్షాలను నరికి వేయడం వలనపర్యావరణ సమతుల్యత నాశనంచెట్లు కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. వాటి కోత వల్ల గాలి నాణ్యత దెబ్బతింటుంది. జలచరాలు మరియు జంతువుల జీవన నాశనంచెట్లు విస్తృతమైన జీవావరణానికి నివాసం కల్పిస్తాయి. వాటిని నరుకుట వల్ల అనేక జంతువులు, పక్షులు నివాసం కోల్పోతాయి. గరడీలు, వాతావరణ మార్పులుచెట్లను తొలగించడం వల్ల వర్షపాతం తగ్గిపోతుంది. ఇది ఎడారీకరణ, గరడీలు మరియు వాతావరణ మార్పులకు దారితీస్తుంది. మట్టి నష్టపోతుందిచెట్లు లేకపోవడం వల్ల మట్టి కదిలి పోతుంది. ఈ తీరున మట్టి ఉగ్రూతలూగడం, భూకంపాలు మరియు వరదల ప్రమాదం పెరుగుతుంది. చట్టాలను ఉల్లంఘించడంఅనుమతులు లేకుండా చెట్లు నరుకుట కఠినమైన నేరంగా పరిగణించబడుతుంది. కానీ కొంతమంది అక్రమంగా చెట్లను నరికి దాన్ని ముఠాల ద్వారా స్మగ్లింగ్ చేస్తున్నారు. ఇది అటవీ సంపదను క్రమంగా ఖాళీ చేస్తోంది. నివారణకు పటిష్టమైన చర్యలుచట్టాల అమలుఅక్రమంగా చెట్ల నరికివేతను నియంత్రించేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలిజనజాగరణజిచెట్ల ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. పున: అటవీకరణనరికివేయబడిన చెట్ల స్థానంలో కొత్త చెట్లను నాటాలి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగండ్రోన్లు మరియు సెన్సార్‌లతో అటవీ ప్రాంతాలను పర్యవేక్షించి, అక్రమ చర్యలను గుర్తించవచ్చు. చెట్లను కాపాడటం మన బాధ్యత. మన పర్యావరణానికి మేలు చేసే ఈ వృక్ష సంపదను కాపాడి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించటం మన కర్తవ్యం. వృక్ష సంరక్షణ చట్టం 1971 లోని సెక్షన్ బి21 ప్రకారం చెట్లను నరికి వేస్తే వెయ్యి రూపాయల నుండి 5000 రూపాయల వరకు జరిమానా తో పాటు వారం నుండి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష విధించబడుతుంది. చెట్లను నరికి వేయడం అంటే మనిషి ప్రాణాలకు ముప్పు. ఒక వృక్షాన్ని అనవసరంగా నాశనం చేయడం చాలా నేరం కాబట్టి భారత శిక్షాస్మృతి భారత అటవీ చట్టం ప్రకారం 1927 లోని సెక్షన్ 33 ప్రకారం, వృక్షాలను విచక్షణారహితంగా వృక్షాలను నరికివేసినందుకు వారి పైన ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చట్టబద్ధం చెట్లను ఏకపక్షంగా నరికి వేయకుండా నిరోధించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెట్ల నరికివేత చట్టం పేర్కొంది. వృక్షాలను నరికి వేయకండి! మానవ మనుగడకు ముప్పు తేకండి.



# జంక్షన్లో దిమ్మెలు..
# ప్రమాదాలకు నెలవులు..!

## - తొలగించాలంటూ బీసీ నాయకుల ఆందోళన

**మిర్యాలగూడ, మే 16,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని తడకమళ్ళ క్రాస్ రోడ్ జంక్షన్ లో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న ఫౌంటెన్ దిమ్మెలు తొలగించాలంటూ శుక్రవారం బిసి సంఘాల ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ లు మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో జంక్షన్ మధ్యలో ఫౌంటెన్, బొమ్మలతో కూడిన దిమ్మెలు ఏర్పాటు చేశారని, ముందు చూపు లేకుండా ఎత్తుగా, వెడల్పుగా నిర్మించడంతో అందం గా కనిపించడం ఏమోగాని రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు,స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని వాటిని తొలగించి, అదే స్థానంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్కువ ఎత్తు, నిడివితో దిమ్మెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకుపోయినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి చౌగాని వెంకన్న గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గాధగోని మహేష్ కుమార్, పులి విద్యాసాగర్, అంతటి రాములు, దోరేపల్లి రాములు, తెల్లపాటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య




**వలిగొండ మే16(ప్రజాజ్యోతి )** ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య ఇద్దరు కలిసి మృతదేహాన్ని తీసుకవెళ్లి మండలంలోని భీమలింగం కాల్వలో వేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు రామన్నపేట సీఐ వెంకటేష్ తో కలిసి మృతుని ఆచూకీ తెలుసుకుని భువనగిరి మండలంలోని సింగన్నగూడెంలో ఇంటికి భార్యను విచారించగా ఆమె అనుమానంగా మాట్లాడటంతో ఆమెను అదుపులోకి తీసుకొని విచారించగా అయితే భర్త సమీప బంధువైన భువనగిరి మండలంలోని గౌస్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ స్వామితో మంగ అక్రమ సంబంధం పెట్టుకుని కొనసాగుతుండగా మంగను భర్త పలుమార్లు ఆమెను మందలించాడు. బుధవారం తెల్లవారుజామున పల్లెర్ల స్వామి ప్రియురాలి ఇంటికి రావడంతో ఇరువురు కలియబడ్డారు. ఈ సందర్భముగా జరిగిన తోపులాటలో సురేష్ మృతిచెందాడని, మృతిచెందిన సురేష్ మృతదేహాన్ని స్వామి, మంగ కలిసిఆటోలో భీమలింగం కత్వ సమీపంలోకి తీసుకవెళ్లి కాల్వలో పడేసామని ఇరువురు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో శుక్రవారం రిమాండ్ చేసినట్లు స్థానిక ఎస్సై యుగందర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే వారికే పార్టీ పదవులు



**పెన్ పహాడ్, మే 16( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో మండల సంస్థగత నిర్మాణం సన్నాహక విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఎమ్మెల్యే మరియు అబ్జర్వర్ మురళి నాయక్, సక్రు నాయక్, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మురళి నాయక్, సక్రు నాయక్ మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, అర్హులైన నాయకులకు కచ్చితంగా పదవులు వస్తాయని



అన్నారు. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందని, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పని చేసి మద్దతు పెంచాలన్నారు. ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని ఎస్సారెస్పీ కాలువ ద్వారా మండలానికి నీరు అందిస్తామని. ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా మండలానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని. మండలనికి ఏది కావాలన్నా తీసుకొచ్చుకునే గొప్ప నాయకుడు తూముల సురేష్ రావు అని వారన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లులు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆర్తి కేశయ్య, దామోదర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, సైదిరెడ్డి, కొండేటి బిక్షం రెడ్డి,సద్దాల నగేష్, సంకరమది సుధీర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, ఒగ్గు దేవయ్య, శివ, శనగని రాంబాబు గౌడ్, ఒగ్గు రవి, ఒగ్గు సైదులు,మున్న కొములయ్య, నీలకంఠం శ్రీను, వెంకన్న, సైదులు, నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..

**ముస్తాబైన సీతారామాంజనేయ స్వామి ఆలయం**

**మాలాధారణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు**

**మూడు రోజులపాటు ఉత్సవాలు**



**హాలియా,మే16(ప్రజా జ్యోతి) :** అనుముల మండల పరిధిలోని చల్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమైనాయి. బ్రహ్మశ్రీ కాటేపల్లి రామలింగేశ్వర శర్మ,ఆలయ పూజారి బ్రహ్మశ్రీ కాటేపల్లి రమేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం విఘ్నేశ్వర పూజ పుణ్యాహ వాచనం,పంచగవ్య ప్రాసన, రక్షాబంధనం,దీక్ష దారుణ, యాగశాల ప్రవేశం,శనివారం యంత్రాలు విగ్రహాలకు పంచామృత నివేదన ,సుగంధ పూజలు, హెూమాలు,ఆదివారం గర్త న్యాసం, బీజ న్యాసం,ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పలువురు భక్తిశ్రద్ధలతో మాలధారణ ధరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం సేకరణ పై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి**

**రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తంకుమార్ రెడ్డి**

**జిల్లాలో 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రబీ ధాన్యం సేకరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్**

**నల్గొండ మే 16(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ జిల్లాలో గత రబీతో పోలిస్తే ఈ రబీలో 160 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రబీ ధాన్యం సేకరణ పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలో ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లాలో ఈ రబీలో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్ను ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటివరకు 70 నుండి 80% ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 5 లక్షల 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలియజేశారు. మరో 22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని చెప్పారు. గత సంవత్సరం ఇదే సమయానికి రబీలో 3 లక్షల 3498 మెట్రిక్ టన్నుల



ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 5 లక్షల 14 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 160 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, టార్పాలిన్ల సమస్యలు లేవని, మొదట్లో రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టకుండా తీసుకరావడం వల్ల సమస్య ఉండేదని, ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవని వెల్లడించారు. జిల్లాలో 8 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొత్తం పూర్తికానున్నట్లు తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఒకే మిల్లుకు పంపించకుండా జిల్లాలోని అన్ని మిల్లులకు సమానంగా పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల మిల్లర్లకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. ధాన్యం సేకరణ పై పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు ఎప్పటికప్పుడు వివరణలు ఇస్తున్నామని, అంతేకాక తనతో పాటు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు,



తహసిల్దారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రత్యక్షంగా పర్య వేక్షిస్తున్నట్లు వెల్లడించారు. . వా కలలో వ్యతిరేక వార్తలు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా ముందుగానే ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రెస్ నోట్, ప్రెస్ మీట్ ల ద్వారా సమాచారం అందించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, యజ్ఞంలా దాన్యం సేకరణ పెద్ద ఎత్తున చేయడం జరుగుతున్నదని, దీని ద్వారా ఎన్నో వేల మంది రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నదని, ఇందుకుగాను పెద్ద ఎత్తున నిధులు కూడా ఖర్చు చేస్తున్నదని, ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, ఆకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు ఇబ్బంది పడకుండా ముందే సిద్ధంగా ఉండాలని, రాష్ట్రప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని సైతం ఈ సీజన్లో కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనడమే కాకుండా, చెల్లింపులు కూడా వెంటనే చేయించడం జరుగుతున్నదని, రానున్న 15 రోజుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌర సరఫ రాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఏ డి ఛాయదేవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.